


స్కూలు వెనగ్గా తోట ఉంది. జామ చెట్లున్నాయి. చెట్లెక్కి పళ్లు కోసుకుంటున్నారు సిల్లలు. తోటమాలి కేకలు వాళ్లు లెక్క చెయ్యటంలేదు.

కొంచెం దూరంలో మామిడిచెట్టు క్రింద కూర్చుని రాఘవ, నేను కబుర్లు చెప్పుకుంటున్నాము!

రాఘవ నా స్నేహితుడు... ఆ ఇంగ్లీషు మీడియం స్కూల్లో టీచరు.

ఇంతలో తోట ప్రక్కనుంచే స్కూలు వైపు వస్తూ కనిపించాడొకాయన. తోట మాలి ఆయనతో ఏదో చెప్తున్నాడు.

నే నడిగేలోపలే చెప్పాడు రాఘవ. "...వస్తున్నాడు హిరణ్యకశిపుడు. ఆయనే మా అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ... పిల్లలకి టెర్రర్!"

"పిల్లలు కాకపోతే పెద్దాళ్ళు కోసుకుంటారా జాంపళ్ళు!" అన్నాను.

"అది ఆయన గ్రహించడు. ఇంగ్లీషు ప్రొఫెసర్ కదా... ఇంగ్లీషువాడి డిసిప్లినే అన్నిట్లో కావాలంటాడు!"

అంతలోనే పిల్లలు ఆయన్ను చూసి పారిపోబోయారు. కేకవేసి అందర్నీ పిలిచాడు... లైనులో నిలబెట్టాడు! ప్రశ్నల వర్షం కురిపించాడు.

"పద మనమో మాట చెపుదాం..." అన్నాను.

"ప్చ్! లాభం లేదురా! ఆయన పట్టిన కుందేటికి మూడే కాళ్లు!"

"పోయిందేముంది? ప్రయత్నిద్దాం..."

ఇద్దరం బయలుదేరి దగ్గరగా వెళ్ళాము. ప్రిన్సిపాలుకి రిపోర్టు చేస్తానన్నాడు. అందర్నీ వారంపాటు సస్పెండు చేయిస్తానన్నాడు' అదీకాక ఫైన్ వేయిస్తానన్నాడు... ఇన్ని మాటలూ ఇంగ్లీషులోనే అన్నారు.

"ఆయనకి తెలుగు రాదా!" అన్నాను నెమ్మదిగా.

"రాకపోవటం ఏమిటి? సిసలైన తెలుగోడు... పేరు పరంధామయ్య! కాని, తెలియని వాళ్లకి 'పి. ధావ్'అని చెప్పుకుంటాడు ఇంగ్లీషులో..."

మా రాఘవ నాగమని సంజ్ఞచేసి ఆయన దగ్గరగా వెళ్లాను "నాలుగు జాంపళ్లు కోసుకున్నంతలో ఏంపోయిందండీ! పాపం పిల్లలు— ఈసారి కోదితెయ్యమని ఇంకెప్పుడు చెయ్యమని వాళ్లంటున్నారుగా!"

"నథింగ్ డూయింగ్. ది సీజ్ నాట్ పన్ష్యయిప్! ...హండ్రడ్ త్ టైమ్స్. అయామ్ నాట్ గోయింగ్ టులీవ్‌దెమ్ ... కమాన్ — ఫాలోమీ ! లెటజ్ గోటుది ప్రిన్సిపాల్ !..." అని నేనింకా ఏదో చెప్పేలోగా విస విస నడచి పోయాడు.

బిక్కు బిక్కు మంటూ పిల్లలు వెన్నంటి వెళ్లారు.

"నే చెప్పలే!" అన్నాడు రాఘవ.

"వీడి పోజు మండ! ... తెలుగులో అడిగితే..."

"చెప్పానుగా అచ్చ తెలుగు వాడని ..."

"అంటే?"

"అసలు తెలుగులో మాట్లాడని వాడని.

వారం (13.2.76) పత్రికలో వేయనందుకు మేము చాలా విచారించినాము.

గుగ్గిలాపు సన్యాసిరావు, మహంది నారాయణ మహర్షి. (శృంగవరపుకోట)

* * *

మనుగడలో మలుపులు (సీరియల్) మాకు బాగా నచ్చింది. 13.2.76 సంచికలో నిజం చెప్పకు, కథ మాకు బాగా నచ్చింది. కె. రామలక్ష్మిగారి అడ్రెస్ మాకు తెలియపర్చండి. ఈ వారం సంచిక ముఖచిత్రం మాకు బాగా నచ్చింది.

సావిత్రి. వై. శేషవతారం (పోతవరం)

## ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

మనసంత విషయమై రాధకు ఎలా చెప్పాడు. ఆమెను ఎలా కన్విన్స్ చేశాడో చెబితే చాలా బాగుండేది. ఎం. ఉషారుబాబు (వైజాగ్)

* * *

20.2.76 నాటి మీ పత్రికలో ప్రచురితమైన 'చంద్రుడికో నూలు పోగు' కథానిక రచించిన గోవిందరాజు సీతాదేవి గారికి నా హృదయపూర్వక అభినందనలు. ప్రచురించిన మీకూను. 'ప్రేమ' సూత్రాని కంకితమై పోయే రచనలు చేస్తున్న ఈనాటి రచయిత(త్రు)ల వ్యూహాల కతీతంగా 'సీత' లాంటి అభాగ్య యువతుల జీవన మార్గానికొక ఆధారం చూపుతూ 'హరీన్' లాంటి ఆదర్శ యువకుని పాత్రను సృష్టించడం నిజంగా మెచ్చదగింది.

ఎం. అప్పారావు (శ్రీకాకుళం)

### క థ లు

13.2.76 తేది వార పత్రికలో 'విమలా రామం'' గారు వ్రాసిన ''నిజం చెప్పకు'' కథ చాలా బాగుంది. వాస్తవిక జీవితానికి చాలా దగ్గరగా ఉంది. కాని ఎటొచ్చి కథచివరలో ప్రకాశం

### యు వ త ర ం

మీరు ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'యువతరం' శీర్షికలో కొందరిని పరిచయము చేస్తున్నారు. కాని ఆ పరిచయాల వలన ఈ పత్రిక పాఠకులుగా మేము నేర్చుకోవలసింది ఏమిటి. ఆయా యువతీ యువకులకు ఏయే హెయిర్ స్టైల్స్ నచ్చుతాయో, ఏయే భాషలచిత్రాలు ఏయే తెలుగు చిత్రాలు నచ్చుతాయో, ఏ సినీ యాక్టర్లంటే ఇష్టమో మేము తెలిసికోవాలని ఈ శీర్షిక ప్రవేశపెట్టారా. ఇది కూడ నేర్చుకోవలసిన విజ్ఞానములో ఒక భాగమా. ఈ శీర్షిక మాకు నచ్చలేదు.

జి. వెంకటరామారావు (పెదవేగిరాల)

---

అట్టే మాట్లాడితే తెలుగులో మాట్లాడ్డం పరువు తక్కువగా భావించేవాడని.''

నాకు నవ్వు వచ్చింది.''...అయితే, ప్రిన్సిపాల్‌కి రిపోర్టు యిచ్చేస్తాడంటావా ? '' అన్నాను.

''ఇస్తాడు. అన్నంతపని చేస్తాడు.''

''పద. మనమో మాట చెపుదాం.''

''లాభంలేదురా! ఈయన ఏమంటే ఆయన దానికి సై ! ...ఈయన ఇంగ్లీషులో ఉద్దండపిండం అని ఆయన అభిప్రాయం. ... ఇంక తిరుగులేదు ధామ్‌గారి బాజానీని!''

''లెటజ్ ట్రై !''

ఇద్దరం నవ్వుకుంటూ ప్రిన్సిపాల్ రూము దగ్గరకి వెళ్లాము.

పిల్లల క్షమాపణలు లెక్కచేయలేదు - ప్రొఫెసర్ ధామ్‌గారు. 'సైలెన్స్' అని వాళ్ల నోళ్లు మూయించాడు.

వాళ్లమీద ఫిర్యాదు ప్రారంభించాడు.

'' ... దోజ్ ట్రీస్ ... '' అని మధ్యలో హఠాత్తుగా ఆగిపోయాడు.

''వ్హట్ ట్రీస్? ...వాట్ ట్రీస్ '' అన్నాడు ప్రిన్సిపాల్ అడ్డువస్తూ.

''దోజ్...దోజ్...'' మళ్లీ తడుముకున్నాడు ప్రొఫెసర్. వెంటనే పిల్లలవైపు తిరిగి ''ఆల్‌రైట్! దిసీజ్ లాస్ట్ వార్నింగ్! ఐలీవ్ ! యుదిస్ టైమ్ ! బి అన్‌గార్డ్ ! నో గోటు యువర్ క్లాసెస్ ! ... '' అన్నాడు.

పిల్లల బ్రతుకుజీవుడా అని మరుక్షణంలో తుర్రున పారిపోయారు.

ప్రిన్సిపాల్ తెల్లబోతూ చూసాడు.

ప్రొఫెసర్‌గారి నవ్వులో జీవం లేదు. ''...లెటజ్‌సే నెక్‌స్ట్ యియర్ సర్!...''అని చరచర తన క్లాసువైపు వెళ్లిపోయాడు.

రాఘవ నా చెయ్యి పట్టుకొని వెనక్కి లాక్కుపోయాడు.

''ఏమిట్రా యిది?''

వాడు నవ్వునాపుకోలేక పొట్ట పట్టుకుంటున్నాడు.

''...మనం చెపితే వినలేదు. వాళ్లు గోల పెడితే వినలేదు...అంత హఠాత్తుగా మనస్సు మార్చుకున్నాడేమిటి ?'' అన్నాను ఇంకా ఆశ్చర్యపోతూనే !

''ఇంకా అర్థంకాలే ?'' అన్నాడు రాఘవ నవ్వు నాపుకుంటూ.

''ఏమిటి ?''

''...దోజ్ దోజ్ ... దగ్గర ఎందుకాగిపోయాడనుకున్నావ్ ? ప్రొఫసర్ ధామ్‌గారు ఇంగ్లీషులో జాంపండు నేమంటారో మర్చిపోయాడన్నమాట !''

అంతే! ఆతర్వాత కడుపట్టుకోవటం నావంతయింది !

